శ్రీరస్తు ! శుభమస్తు !! అవిఘ్నమస్తు !!!

శ్రీ త్యాగరాజ సంగీత సభ ట్రస్టు (రిజిష్టర్డ్)

స్థాపితం : 1980

# శ్రీ త్యాగరాజ సంగీత సభ మందిరం

(సంగీత, నృత్య, సాహిత్య, ఆధ్యాత్మిక కళాకేంద్రం)

(లాభాపేక్ష లేని సంస్థ)

డోర్ నెం : 13-7-1ఎ, త్యాగరాజ నగర్, రామచంద్రాపురం-533255-తూ॥గో॥జిల్లా-ఆంధ్రప్రదేశ్

సెల్ : 9885765969, 9949991626, 9440017280.

Email : stsstrustrcpm.gmail.com

కంచి కామకోటి పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీ శంకర జయేంద్ర సరస్వతి స్వామి వారు మరియు

శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వార్ల దివ్య ఆశీస్సులతో

శ్రీశ్రీశ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి వార్ల దివ్య ఆశీస్సులతో...

శ్రీశ్రీశ్రీ విజయదుర్గా పీఠాదిపతులు వెదురుపాక గాడ్ గారి దివ్య ఆశీస్సులతో...

## కళాభిమానులకు నమస్సులతో :

సంగీత సాహిత్యాలు, సరస్వతి స్వరూపాలు, సాహిత్యం అక్షరంలో ప్రతిబింబిస్తే, సంగీతం స్వరంలో పరవసిస్తుంది అక్షరభావం విధ్యాదికులను మరిపిస్తే, సంగీతం శృతిలయలు వేదికగా హృదయాలను మైమరపిస్తుంది. స్వర సంపద మన జాతికి లభించిన వరం. ఎందరో సంగీత కళాకారుల సాహిత్యంలో రాగాలు మనసును సృశించాయి.

## శ్రీ త్యాగరాజ సంగీత సభ గురించి క్లుప్తంగా :
## సభ ఆవిర్భావం :

కళలకు కాణాచి ఎందరో కళాకారులకుపుట్టినిల్లు అయిన తూర్పు గోదావరి జిల్లాలోని రామచందాపురం పట్టణంలో సంగీత సాహిత్యాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 1980 ఏప్రిల్ నెలలో కీ॥ శే॥ జోశ్యుల సూర్యాప్రకాశరావు గారు అధ్యక్షులుగా, ప్రముఖ మృధంగ విద్వాంసులు శ్రీ ఏడిద రామకృష్ణ హరనాద్ బాబు గారు కార్యదర్శిగా కీ॥శే॥ గాడేపల్లి గోపాలకృష్ణ గారు ఉపాధ్యక్షులుగా కీ॥శే॥ ప్రయాగ నరసింహ మూర్తి గారు సహాయ కార్యదర్శిగా కీ॥శే॥ పి.వి.కె. భీమేశ్వర రావు గారు కోశాదికారిగా కార్య నిర్వాహక సభ్యులుగా కీ॥శే శ్రీ నేదునూరి వెంటేశ్వర రావు గారు, శ్రీ సి.హె.చ్. విశ్వేశ్వ రరావు గారు శ్రీ వి.ఎస్.ఆర్. ఆంజనేయులు గారు, శ్రీ టి.వి. సుబ్బారాయశాస్త్రి గారు, శ్రీ డి.వి. రమణ గారు శ్రీ ద్విబాష్యం నగేష్ బాబు గారు శ్రీ పి. సూర్యానారాయణ ప్రసాద్ గారు,మరియు అనేక మంది సంగీతాభిమానులు సభ్యులుగా శ్రీ త్యాగరాజ సంగీత సభ స్థాపించబడినది.

## స్వంత భవన నిర్మాణం :

పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కీ॥శే॥ శ్రీ అడ్డూరి పద్మనాభరాజు గారు, స్థానిక ప్రముఖ వైద్యులు కీ॥శే॥ శ్రీ డాక్టరు శిష్టా శేషగిరి రావు గారు పురపాలక సంఘ మాజీ చైర్మన్ శ్రీ ఎస్.ఆర్.కె. రాజ గోపాల నరసరాజు గారు ఇంకా అనేకమంది దాతల ఔదార్యంతో స్వంత భవన నిర్మాణం జరిగినది. ఈ భవనాన్ని పద్మశ్రీ, పద్మభూషణ్ కీ॥శే॥ శ్రీ డాక్టర్ మంగళంపల్లి బాల మురళి కృష్ణ గారు తమ అమృత హస్తాలతో ది. 25-12-1985 న ప్రారంభోత్సవం చేయడం, ఒక విశేషమైతే, ఈ భవనం ఉన్న ప్రాంతానికి త్యాగరాజ నగర్ అని పేరు పెట్టడం శ్రీ త్యాగరాజ సంగీత సభ చరిత్రలో ఒక మైలు రాయి.

## నిర్వహించిన కార్యక్రమాలు :

ఈ నాలుగు దశాబ్దాలలో రామచంద్రపురం మరియు పరిసర ప్రాంతాల ప్రజల వదాన్యత తో శాస్త్రీయ లలిత, సాహిత్య, సంగీత సభలు నిర్వహింపబడి రామచంద్రపురం పట్టణ సాంస్కృతిక ప్రతిష్టను ఇనుమడింప చేసి, శాస్త్రీయ సంగీతంలో లబ్ధప్రతిష్టులైన మహా విద్వాంసులు పద్మశ్రీ, పద్మభూషణ్ డా॥ మంగళంపల్లి బాల మురళికృష్ణ గారు పద్మశ్రీ, డా॥ ఈమని శంకర శాస్త్రి గారు, శ్రీ చిట్టి బాబు గారు, శ్రీ కదిరి గోపాల నాద్ గారు, మాండోలిన్ శ్రీ యు. శ్రీనివాస్ గారు, శ్రీ ఎమ్.ఎస్. రామారావు గారు లాంటి విద్వాంసుల కచేరీలతో పాటు, రాష్ట్రంలోని అనేక మంది ఔత్సాహిక సంగీత కళాకారులను ప్రోత్సహించి రామచంద్రాపురం సంగీత వైభవానికి తోడ్పడుతుంది శ్రీ త్యాగరాజ సంగీత సభ

## ప్రస్తుతం భవనం స్థితి :

నాలుగు దశాబ్దాలుగా ఎన్నో సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకు వేదికగా నిలిచిన సంగీత సభ భవనం శిదిలావస్థకు చేరుకుంది.

## నూతన భవన పున: నిర్మాణం :

శ్రీ త్యాగరాజ సంగీత సభ కళా సాంస్కృతిక రంగాలలో ప్రతిష్ఠాత్మకమైన సాంస్కృతిక సంస్థగా మన రామచంద్రాపురం పట్టణంలో కీర్తి నార్జించిన విషయం అందరికి విదితమే. అందుకే శిథిలావస్థకు చేరిన భవనాన్ని పున: నిర్మించి పూర్వ వైభవం తేవాలని సంకల్పించినాము. సుమారు 1 కోటి 90 లక్షల అంచనా వ్యయంతో, పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ శ్రీ బి.ఎస్ మూర్తి గారు (చెన్నై) గారిచే అన్ని హంగులతో కూడిన అత్యంత ప్రతిష్ఠాకరముగా శ్రీ త్యాగరాజ సంగీత సభ భవన నిర్మాణమునకు రూప కల్పన చేసి, పున: నిర్మాణ పనులు ప్రారంబించామని తెలియజేయుచున్నాము.

## నూతన భవన విశిష్టతలు :

మన జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ త్యాగరాజ సంగీత సభ భవనములోని కొన్ని ప్రధాన అంశములు

* శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో శ్రీ త్యాగరాజ భవనమునకు ఉత్తరం వైపున శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణము మరియు అర్చక స్వామికి వసతి సౌకర్యం.
* రామచంద్రాపురం మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న పురోహితులు, అర్చకులు, తమ విధులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా కేంద్ర కార్యాలయము ఏర్పాటు.
* సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా సుమారు 300 సీట్లు కెపాసిటి గల ఏ.సి. ఆడిటోరియం
* ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం 200 మందికి సరిపడ విశాలమైన హాలు
* సంగీత సభ భవనము మొదటి అంతస్తులో వేద పాఠశాల నిర్వహణ, వేద ప్రవచనం చేయుటకు ఒక పెద్ద హాలు మరియు అన్ని వసతులతో కూడిన నాలుగు గదులు.
* దేశంలో వివిధ ప్రాంతాలనుంచి స్వామిజీలు, పీఠాధిపతులు, అవధూతలకు మన ప్రాంత పర్యటనకు వచ్చినపుడు వారు బస చేయడానికి ప్రత్యేక వసతి ఏర్పాటు.

## నూతన భవన నిర్మాణానికి సహకరించిన వదాన్యులు :

ఇంతవరకు ఈ నూతన భవన నిర్మాణానికి తమ వంతు సహకారం అందించడానికి ముందుకు వచ్చిన వదాన్యులు

డా॥ శ్రీ శిష్టా అమ్మన్న పంతులు గారు - రామచంద్రాపురం

శ్రీ పిడపర్తి నరసింహ మూర్తి గారు - చెన్నై

కీ॥శే॥ శ్రీ బుద్ధవరపు సుందర కృష్ణా రావు గారు - హైదరాబాద్

శ్రీ బుద్ధవరపు భాస్కర రావు గారు - బెంగుళూరు

శ్రీ బుద్ధవరపు సుబ్బరావు గారు - బెంగుళూరు

శ్రీ బుద్ధవరపు సత్యనారాయణ మూర్తి గారు - చెన్నై వీరి దాతృత్వంతో నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగినది.

## మన నియోజక వర్గ మరియు పట్టణ ప్రముఖులు

గౌ॥ శ్రీ॥ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు, పార్లమెంట్ సభ్యులు,

గౌ॥శ్రీ॥ చెల్లు బోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ గారు, బి.సి. సంక్షేమ శాఖామాత్యులు

గౌ॥శ్రీ॥ తోట త్రిమూర్తులు గారు, శాసన మండలి సభ్యులు

గౌ॥శ్రీ॥ ఎస్.ఆర్.కె. రాజగోపాల నరసరాజు గారు, పురపాలక సంఘ మాజీ చైర్మన్

గౌ॥ శ్రీమతి గాదంశెట్టి శ్రీదేవి గారు, పురపాలక సంఘ చైర్ పర్సన్,

గౌ॥ శ్రీ॥ వాడ్రేవు సాయి ప్రసాదు గారు, మున్సిపల్ కౌన్సిలర్,

గౌ॥ శ్రీ॥ అడ్డూరి జగన్నాథ వర్మ గారు, పారిశ్రామిక వేత్త

గౌ॥ శ్రీ॥ కొవ్వూరి తాతారెడ్డి గారు, అధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్

గౌ॥ శ్రీ॥ గరిగిపాటి సూర్యనారాయణ గారు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్

వంటి అనేకుల అండదండలతో ప్రోత్సాహంతో, దాతలు, వదాన్యులు మన పట్టణములో సంగీత, సాంస్కృతిక, సాహిత్య, ప్రతిష్ఠను పెంపొందించే విధముగా సహకారము అందిస్తున్న ఎందరో మహాను బావులు అందరికి మా వందనములు.

## దాతలకు విజ్ఞప్తి :

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీ త్యాగరాజ సంగీత భవనములో 6 గదులు నిర్మాణము చేపట్టినాము, ఒక్కొక్క గది నిర్మాణానికి సుమారు 6 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయడమైనది, ఎవరైనా రసహృదయులైన దాతలు గది నిర్మాణమునకు ముందుకు వచ్చినచో వారు సూచించిన పేరును ఆ గదికి శిలాఫలకంపై వ్రాసి ఏర్పాటు చేయబడును. సహృదయులైన దాతలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మా మనవి. ఇంతవరకు శ్రీ త్యాగరాజ సంగీత భవనములో గదుల నిర్మాణానికి తమ వంతు సహకారం అందించడానికి ముందుకు వచ్చిన వదాన్యులు

శ్రీ ఏడిద రామకృష్ణ హరనాద్ బాబు గారు - హైదరాబాద్, శ్రీ మంగళపల్లి అనిల్ కుమార్ - హైదరాబాద్, శ్రీ మద్దూరి వెంకట లక్ష్మిపతి రావు గారు - రామచంద్రాపురం

## విరాళాలు పంపించవలసిన చిరునామ :

కళాపోషకులు, దాతలు మరియు రసహృదయులైన ప్రవాస భారతీయులు తమ విరాళాలను ఈ దిగువ చిరునామాకు పంపగలరు.

**శ్రీ త్యాగరాజ సంగీత సభ ట్రస్టు**

రామచంద్రాపురం - 533 255

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,

**SB A/c No : 728102010000060**

**IFSC Code : UBIN0572811**

**Phone Pay : 9949991626**

**Google Pay : 8500415506**

5 వేల రూ॥లు పైబడి విరాళములు ఇచ్చిన దాతల పేర్లు శిలాఫలకముపై వేయబడును.

## శ్రీ త్యాగరాజ సంగీత సభ గౌరవ డైరెక్టర్లు :


శ్రీ ఏడిద రామకృష్ణ హరనాద్ బాబు - హైదరాబాద్, (త్యాగరాజ సంగీత సభ ఫౌండర్ సెక్రటరి)

శ్రీ పిడపర్తి నరసింహమూర్తి - చెన్నై, (మేనేజింగ్ డైరెక్టర్, ప్రుమాటెక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్)

శ్రీ బి.ఎస్. మూర్తి - చెన్నై, (మేనేజింగ్ డైరెక్టర్, పాడ్ గ్రో కన్సల్‌టెంట్స్)

శ్రీ వాడ్రేవు బాపిరాజు - వెదురుపాక, (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, విజయ దుర్గా పీఠం)

శ్రీ టి.వి. సబ్బారాయ శాస్త్రి - పల్లిపాలెం, (ప్రముఖ వయోలిన్ విద్వాంసులు)


## సంగీత సభ వినయ విజ్ఞాపనము :

నేటి సమాజం ఆరోగ్యవంతంగా ఉండటానికి శాస్త్రీయ కళల పాత్ర ఎంత విశిష్టమైనదో మనకు తెలుసు, శ్రీ త్యాగరాజ సంగీత సభను పునరుద్ధరించి తిరిగి రామచంద్రాపురంలో నిరంతరం సంగీత కార్యక్రమాలు నిర్వహించి నేటి తరంలో సంప్రదాయ విలువలు పెంపొందించడం ఎంతైనా అవసరం, అందరం తలో చేయి వేసి ఈ సంగీత జ్యోతి ఆరకుండా కాపాడుదాం. అందుకై మీ సహకారానికి, మీ సహాయానికి అర్థింపుతో కూడిన ఆహ్వానము. సంగీత, సాహిత్య ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వాహణ ద్వారా సనాతన హిందూధర్మాన్ని, భారతీయ సంస్కృతిని పరిరక్షించాలనే లక్ష్యంతో ప్రారంభించిన మన శ్రీ త్యాగరాజ సంగీత సభ భవన పున: నిర్మాణ బృహత్ కార్యక్రమానికి దాతలు, కళాపోషకులు, కళాభిమానులు తమ చేయూతను అందించి సహకరించవలసినదిగా కోరి ప్రార్థిస్తున్నాము.

ఇట్లు :


| డా॥ శిష్ట్లా అమ్మన్న పంతులు | తటవర్తి శ్రీనివాస్ | ఆరాద్ది శ్రీధర్ |
|---|---|---|
| చైర్మన్ & మేనేజింగ్ ట్రస్టీ | జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ & సెక్రటరీ | కోశాధికారి |
| 98857 65969 | 9949991626 | 9440017280 |

మరియు శ్రీ త్యాగరాజ సంగీత సభ ట్రస్ట్ కమిటి సభ్యులు



## శ్రీ త్యాగరాజ సంగీత సభ భవనము నూతన నమూనా చిత్రములు





















ఆర్కిటెక్ట్ : పాడ్ గ్రో కన్సల్‌టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై.

కాంట్రాక్టర్ : కె.యస్.యన్. కన్‌స్ట్రక్షన్స్, చెన్నై.